# పత్రికా ప్రకటన

18.01.2022

నందమూరి తారకరామారావు గారి వర్ధంతి సందర్భంగా ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం వర్సిటీలోని ఎన్.టి.ఆర్ విగ్రహానికి వర్సిటీ రిజిస్ట్రార్ డా. ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డా. ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ... సినీ రంగంలో ఆయన తన నట విశ్వరూపంతో ప్రపంచంలోని తెలుగు ప్రజలందరికీ చాలా గొప్పగా ఉత్తేజాన్ని తీసుకొచ్చారని అన్నారు. ప్రజాసేవ చేయాలనే తపనతో తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేయాలనే ఉద్దేశంతో నటన తరువాత రాజకీయ రంగంలో ప్రవేశించి ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి అతి కొద్ది కాలంలోనే ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. పేద ప్రజలకు రూ.2కే కిలో బియ్యం అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. అలాగే రాజకీయంగా కూడా ఎన్నో సంస్కరణలు చేపట్టారని అన్నారు. ఈయన పాలనతో లంచం తీసుకోవాలంటే అధికారులు వణికిపోయేవారని అన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయంను కుప్పంలో నెలకొల్పడంతో పాటు మహిళలకు ప్రత్యేకంగా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని తిరుపతిలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పారని అన్నారు. అలాంటి మహనీయుని వర్ధంతిని వర్సిటీ తరపున జరుపుకుని ఆయన్ను స్మరించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో వర్సిటీ బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**- డా.పి.మురళీకృష్ణారెడ్డి, పి.ఆర్.ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**




THIR ALLUVAR BHAVAN

